# కుంభరాశి

## ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషము 1, 2, 3, 4 పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు

ఈ రాశివారికి గురుడు జులై 13 వరకు 6 వ ఇంట సువర్ణమూర్తి, తదాది 7 వ ఇంట రజితమూర్తి, శని సంవత్సరమంతయు 10 వ ఇంట సువర్ణమూర్తి, రాహువు జనవరి 29 వరకు 8 వ ఇంట లోహమూర్తి తదాది 7 వ ఇంట లోహమూర్తి, కేతువు జనవరి 29 వరకు 2 వ ఇంట లోహమూర్తి తదాది 1 వ స్థానములో లోహమూర్తి గా సంచారము చేయును.

ఈ రాశివారికి ఈ సంవత్సరము మిశ్రమముగా వుంటుంది. వివాహాది శుభకార్యములు సకాలములో పూర్తి చేయుటకు కొంత ఇబ్బందులు ఎదురవును, సమయానికి ధనము చేతికి అందును. ఈ రాశివారికి గురుడు జులై 14 తరువాత యోగప్రదుడు, గొప్పవారి పరిచయముల వలన మీపనులు సులభముగా పూర్తి అగును, ఆధ్యాత్మిక కార్యక్రమములయందు ఎక్కువగా పాల్గొంటారు, శుభకార్యా నిమిత్తము ధనవ్యము చేస్తారు, శని సంచారము వలన కొన్ని ప్రతికూల ఫలితములు వస్తాయి, వృత్తి వ్యవహారాలలో సమయానుకూలముగా తగిన ప్రోత్సాహము లభించి ముందుకు వెళ్లుతారు, సంవత్సర మధ్యమములో మంచి గుర్తింపు, కార్యదక్షత, సంఘములో గౌరవము పెరుగుతాయి, శని సంచారము వలన గృహనిర్మాణ ప్రయత్నములు అంతగా ఫలించవు, మధ్య మధ్యలో మీ నోటి దురుసు తనము వలన చేసే పనులలో ఇబ్బందులు ఎదుర్కొంటారు, కొన్ని ముఖ్యమైన పనులు మధ్యలోనే నిలిచిపోతాయి, శత్రు వృద్ధి జరుగుతుంది, ప్రారంభించిన ప్రతి పనిలో కూడా తొలుత కొంత ఇబ్బందులు ఏర్పడిన, తరువాత అనుకున్న పనులు నెరవేరుతాయి.

ఉద్యోగస్తులకు, వృత్తి, వ్యాపారస్తులకు చేసే పనిలో కొన్ని చికాకులు కలుగుతాయి, జీవిత భాగస్వామి ఆరోగ్య విషయములో కొంత జాగ్రత్త అవసరము, రాజకీయ నాయకులకు సొంత వారినుండి మాటలు తప్పవు, ఇంజనీర్లు, షేర్ మార్కెట్ వ్యాపారస్తులకు, బిల్డింగ్ కాంట్రాక్టర్లకు శ్రమతో కూడిన ఫలితములు వుంటాయి, గతములో అనుకున్న పనులు ప్రస్తుతము నెరవేరే సూచనలు కలవు. దానిక్ తగిన ప్రయత్నములు చెయ్యండి. దైవ అనుగ్రహమువలన తలచిన పనులు నెరవేరుతాయి.

ప్రతినిత్యము ఈ రాశి వారు గృహములో నువ్వుల నూనెతో దీపారాధన, శివాలయ దర్శనములు, దాన ధర్మములు యందు పాల్గొంటారు, స్త్రీలు లలితా పారాయణము, తులసి పూజ, గోపూజ చేయుట వలన గృహ శాంతి కలుగుతుంది.

www.sakalapoojalu.com